# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడ్

(Regd. No.AMC/KNA/DCO/2016/122)

డోర్ నెం. 54-16-3/3, ప్లాటు నెం. 48, రోడ్ నెం.3, లయోలా గార్డెన్స్ కాలనీ, విజయవాడ-520008.

Ph : 0866-2452129 E-mail : housing.emp@gmail.com Web : www.aphousingsociety.com


**Ref : Lr. No. 09/PRE/2020-21, Date : 18.07.2020**

(శ్రీహరిపురము ప్రభుత్వ ఉద్యోగుల కాలనీ. కేతనకొండ-విజయవాడలో ప్లాటు బుక్ చేసుకున్న సభ్యులకు మాత్రమే!)

To,

శ్రీమతి/శ్రీ________________________________________

అడ్మిషన్ నెం. ______________ గారికి నమస్కరించి

మన సొసైటీచే నిర్మితమవుచున్న 'శ్రీహరిపురము' ప్రభుత్వ ఉద్యోగుల కాలనీ లే-అవుట్‌కు మొత్తం ఎకరాలు 84.29 సెంట్లలో 828 ప్లాట్లతో APCRDA వారు TLP No.MAU61-DP0VIJ(LAD)/3/2019 గా అనుమతి మంజూరు చేశారని తెలియచేయటానికి సంతోషిస్తూ, మీరు అందించిన సహకారానికి మా హృదయ పూర్వక ధన్యవాదములు !

ప్రస్తుతం COVID-19 (కరోనా) వైరస్ దృష్ట్యా మరియు ప్రభుత్వము విధించిన ప్రత్యేక నిబంధనల కారణంగా ప్లాట్ కొరకు అడ్వాన్సు సొమ్ము చెల్లించిన 715 మంది సభ్యులు లాటరీ కార్యక్రమములో పాల్గొనుట అసాధ్యముగా ఉండుట వలన ఎంతమందితో లాటరీ పద్దతిని కొనసాగించాలి అనే విషయమై కృష్ణాజిల్లా కలెక్టరు గారికి మరియు సహకార శాఖ కమీషనరు గార్లను వివరణ కోరగా Covid-19 -Guidelines ను అనుసరించి లాటరీ నిర్వహించుకోవాలని DCO, Krishna District వారి లేఖ నం.1211/2020/E తేది : 17.07.2020 ద్వారా తెలియచేసి ఉన్నారు. కావున వారి ఆదేశాలను అనుసరించి లాటరీ ప్రక్రియను పూర్తిచేయాలని నిర్ణయించబడినది.

## లాటరీ తీసే విధానము

1. APCRDA వారి అప్రూవల్ పొందిన ప్లానులో సొసైటీ ద్వారా ప్లాట్ బుక్ చేసుకున్న సభ్యులందరకూ వారి వారి ప్లాట్ నంబర్లను కేటాయించుట కొరకు లాటరీ తీయబడుతుంది.
2. లాటరీని చీటీలతో కూడిన సాంప్రదాయ Lucky Dip Draw పద్దతిలో తీయబడును.
3. పెద్దలు, సొసైటీ డైరెక్టర్లు, హాజరైన సభ్యులు, సహకార శాఖ పరిశీలకులు మొదలగు వారి సమక్షములో లాటరీ ప్రక్రియ నిర్వహించబడును.
4. 400 చ॥గ॥లు, 300 చ॥గ॥లు 244 చ॥గ॥లు, 165 చ॥గ॥లు, గల సైజు ప్లాట్లకు ఆయా సైజుల/సెగ్మెంటుల వారీగా వేర్వేరుగా లాటరీ తీయబడును.
5. లాటరీ ప్రక్రియ మొత్తము రెండు వీడియో కెమేరాలతో రికార్డింగు ద్వారా సభ్యులు తమ ఇంటివద్ద నుండే Online (Live) లో ప్రత్యక్షముగా చూసుకొనేటట్లుగా, అందుకు వీడియో కాన్ఫరెన్సు లింకును మరియు లాటరీ తీసే సమయాన్ని (వివిధ సైజుల ప్లాట్ల సెగ్మెంట్ల వారీగా) సభ్యులందరికీ రెండు రోజుల ముందు వారి Whatsapp, SMS, E-mail మరియు వారి వ్యక్తిగత ఫోన్ నంబర్లకు కూడా సమాచారం ఇవ్వబడును. ప్రతి ఒక్క ప్లాటు Draw ను ఫోటోలతో పాటు వీడియో రికార్డింగు చేస్తూ నిర్వహిచబడును.
6. లాటరీ (Lucky Dip) లో ఆయా సంబంధిత సెగ్మెంటులో (నాలుగు రకాల ప్లాటు సైజులకు విడివిడిగా) సభ్యుల అడ్మిషను నెంబర్లు కలిగిన చీటీలు ఒక అద్దాల పెట్టెలో, సభ్యులకు సరిసమానమైన ప్లాటు నంబర్లు కలిగిన చిట్టీలు మరొక అద్దాల పెట్టెలో - రెండు వేర్వేరు పెట్టెలలో పరిశీలకుల సమక్షంలో వేయబడును. ఒకేసారి ఆ రెండు వేర్వేరు పెట్టెల నుండి ఒక్కొక్క చీటీని బయటకు తీయబడును. ఒక పెట్టె నుండి తీయబడిన అడ్మిషను నెంబరుకు, మరొక పెట్టె నుండి తీయగా వచ్చిన ప్లాటు నెంబరును మ్యాచ్ చేసి ఆ సభ్యునికి సంబంధిత ప్లాటు నంబరు కేటాయించబడును. (సొసైటీ బైలా No. 38(V) ను అనుసరించి)

7. లాటరీ లో వచ్చిన ఆ ప్లాటు నెంబరును ఆ సభ్యునికి కేటాయించి, ఒక కన్ఫర్మేషను లెటర్‌ను అక్కడికక్కడే ఇవ్వబడును. ప్లాటు కేటాయించిన రోజునుండి 15 రోజులలో సభ్యుడు / సభ్యురాలు మొత్తం బ్యాలన్సు సొమ్ము మరియు ఈ దిగువ తెలియచేసిన రిజిస్ట్రేషను ఛార్జీలు సొసైటీకి చెల్లించి సభ్యుని పేరున ప్లాటును రిజిస్ట్రేషను చేయించుకోవాలి. బ్యాంకు లోను కావలసిన వారికి మరొక్క 15 రోజులు అదనపు సమయం ఇవ్వబడును.

సొసైటీ AGM తేది : 10.08.2019 తీర్మానము నెంబరు 49 ప్రకారం రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఈ క్రింది విధంగా సొసైటీకి అదనంగా చెల్లించి ప్లాటును రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను.

| ప్లాటు సైజు | రిజిస్ట్రేషను ఛార్జీలు | | సభ్యుడు చెల్లించవలసిన మొత్తం రిజిస్ట్రేషను ఛార్జీలు |
|---|---|---|---|
| | చ॥గ॥ ఒక్కంటికి రూ. 375/- చొప్పున | ఇతర ఛార్జీలు గా చ॥గ॥ ఒక్కంటికి రూ. 20/-చొ॥ | |
| 165 చ॥గ॥ ప్లాట్లు | 61,875/- | 3,300/- | 65,175/- |
| 244 చ॥గ॥ ప్లాట్లు | 91,500/- | 4,880/- | 96,380/- |
| 300 చ॥గ॥ ప్లాట్లు | 1,12,500/- | 6,000/- | 1,18,500/- |
| 400 చ॥గ॥ ప్లాట్లు | 1,50,000/- | 8,000/- | 1,58,000/- |

సొసైటీకి అన్ని చెల్లింపులు ‘Andhra Pradesh State Govt. Employees MAC House buliding Society Ltd.’ పేరున RTGS, NEFT/ చెక్కు/డి.డి. మొదలగు వాటి ద్వారా చెల్లించవలెను. నగదు స్వీకరించబడదు.

## లాటరీ జరుగు తేదీ, సమయము, ప్రదేశము

తేది, సమయము : ది.29.07.2020 బుధవారం రోజున ఉదయం 09.00 గం.ల నుండి

ప్రదేశము : కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామ పంచాయితీ పరిధిలోగల మన లే-అవుట్‌ను ఆనుకొని ఉన్న CBR Academy of Sports & Education వారి ఆడిటోరియమ్‌లో లాటరీ నిర్వహించబడును.

APCRDA వారు ఆమోదించిన చేసిన లే-అవుట్ ప్లాను ప్రకారం మొత్తం 828 ప్లాట్లు ఈ విధముగా గలవు.

| Plot Size | No. of Plots approved in Layout | No. of plots mortgaged to APCRDA (15% plotted area) Regd. Mortgage deed No. 1923/2020, Dt. 22.06.2020 | No. of Plots allotted to advance paid members | Balance plots |
|---|---|---|---|---|
| 165 చ॥గ॥ ప్లాట్లు (45’×33’) | 250 | 10 | 240 | 0 |
| 244 చ॥గ॥ ప్లాట్లు (55’×40’) | 257 | 45 | 212 | 0 |
| 300 చ॥గ॥ ప్లాట్లు (60’×45’) | 238 | 35 | 203 | 0 |
| 400 చ॥గ॥ ప్లాట్లు (72’×50’) | 70 | 10 | 60 | 0 |
| అతిపెద్ద ప్లాట్లు | 10 | 06 | - | 4 |
| Aminities ప్లాట్లు | 03 | - | - | 3 |
| **Total** | **828** | **106** | **715** | **7** |

## లే-అవుట్‌లో చేపట్టబోయే అభివృద్ధి పనులు

(a) మన లే-అవుట్‌లో నిర్మించే 80'/60'/40' రోడ్లు, డ్రయినేజీ లైన్లు, కరెంటు లైన్లు, వాటర్ లైన్లు, వాటర్ ట్యాంకులు ,సీవరేజి ట్యాంకులు, తారు రోడ్లు, పార్కులకు కాంపౌండు వాల్, మొక్కలు, పచ్చదనం అభివృద్ధి, కల్వర్టుల నిర్మాణం మొదలగు అన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన సివిల్ పనులకు APCRDA వారి Specifications ప్రకారం డిజైన్లు తయారు చేయుట, పర్యవేక్షణ కొరకు మన సొసైటీ EC తీర్మానము ద్వారా ప్రాజెక్టు ఇంజనీరు గారిని నియమించియున్నాము. వాగు వెంబడి రిటైనింగ్ వాల్ నిర్మాణం, లే-అవుట్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, 80' రోడ్డు మధ్యలో డివైడర్లు మొదలగు నిర్మాణాలు కూడా చేయాలని నిర్ణయించడమైనది.

(b) లే-అవుట్‌లో అన్ని సివిల్ పనులు APCRDA వారి Specifications ప్రకారం ఫిబ్రవరి 2021 నాటికి మరియు మొత్తం పనులు May 2021 నాటికి పూర్తవుతాయని ఆశిస్తున్నాము.

c) లే-అవుట్ సివిల్ పనుల ప్రగతి, పర్యవేక్షణ కొరకు అదే లే-అవుట్‌లో ప్లాట్ల కొరకు అడ్వాన్సు చెల్లించిన సభ్యులలో ముగ్గురు ఇంజనీర్లతో కూడిన 'Works advisory Committee' ని మన సొసైటీ EC తీర్మానము ద్వారా ఏర్పాటు చేసియున్నాము. మన సొసైటీ CEO (M.Tech-Civil) గారి పర్యవేక్షణలో లే-అవుట్ పనులు జరుగును.

## ఇతర ముఖ్య విషయాలు

1. ప్లాటు ధర మొత్తాన్ని అడ్వాన్సుగా చెల్లించిన సభ్యులు సొసైటీ తీర్మానమును అనుసరించి రిజిస్ట్రేషను ఛార్జీలు చెల్లించనవసరము లేదు. వారికి సంబంధించిన ఇతర విషయాలపై కూడా సొసైటీ పాలక వర్గం ఒక నిర్ణయం తీసుకొని రిజిస్ట్రేషన్‌లోపు తెలియజేయబడుతుంది.
2 ప్లాటు వాస్తవ కొలతలను అనుసరించి సొమ్ము చెల్లించవలెను.
3. రోడ్డు శూల/వీధి చూల/ వీధిపోటు మరియు ఆక్షేపణగా గల ప్లాట్లు లాటరీలో కలపబడవు.
4. బ్యాంకు లోను పొందగోరే సభ్యులకు ప్లాటు నంబరుతో కూడిన అగ్రిమెంటు ఇవ్వబడును. సభ్యుడు ఇంతకుముందే సొసైటీ ద్వారా పొందిన అగ్రిమెంటును సొసైటీ కార్యాలయమునకు స్వాధీనము చేసి నూతన అగ్రిమెంటు పొందవలెను. లాటరీ తీసిన రోజున SBI, Union Bank (AB), ICICI Bank ల వారు హాజరై లోన్లు, వడ్డీ రేట్లు తదితర వివరాలు సభ్యులకు తెలియచేస్తారు.
5. ప్లాట్లు బుక్ చేసుకొన్న రక్త సంబంధీకులైన భార్యా-భర్త, తల్లీ-కుమారుడు, తండ్రీ-కుమారుడు, తండ్రీ-కుమార్తె, తల్లీ-కుమార్తె, అన్న-తమ్ముడు, అన్న-చెల్లెలు, అక్కా-చెల్లెలు మొదలగు Primary Blood Relation కలిగి ఉన్న వారికి మరియు తోటికోడళ్ళు, తోడల్లుడులు, వదిన-ఆడపడుచులు మొదలైన Secondary Blood Relation గల వారికి మాత్రమే లేదా ఇద్దరికంటే ఎక్కువమంది రక్త సంబంధీకులు ఉన్నయెడల, ప్రక్కప్రక్కన, ముందు వెనుక, ఒకేచోట ప్లాట్లు కేటాయించుటకు సొసైటీ AGM మరియు EC మీటింగులో తీర్మానించడమైనది. అట్టి రక్త సంబంధీకులు ఎవరైనా ఉంటే సొసైటీకి తెలియచేయాలని ఇప్పటికే ప్రతి సభ్యుడిని ఫోను ద్వారా కోరియున్నాము. అట్టి వారి లిస్టును లాటరీ తీసే నాటికి తయారు చేసి, తదనుగుణంగా లాటరీ నిర్వహించబడుతుంది.

**ఈ లేఖతో దిగువ సూచించినవి జతపరచుట జరిగింది - సభ్యులు సరిచూసుకోగలరు.**

(i) APCRDA వారు ఇచ్చిన లే-అవుట్ ఆర్డరు కాపీ
(ii) APCRDA వారు ఆమోదించిన లే-అవుట్ ప్లాను కాపీ
(iii) సభ్యుడు సొసైటీకి చెల్లించిన ప్లాటు అడ్వాన్సు సొమ్ము, ఇంకనూ చెల్లించవసిన సొమ్ము, వారు బుక్ చేసుకున్న ప్లాటు సైజు మొదలగు వివరాలతో కూడిన వ్యక్తిగత ఖాతా కాపీ
(iv) ప్లాటు బుక్ చేసుకున్న సభ్యులకు ప్రత్యేకముగా తయారుచేసిన ID Card

వివరాల కొరకు : Tel : 0866-245219, 9100666219 (Secretary), 9100666211 (CEO)
E-mail : housing.emp@gmail.com, Website : aphousingsociety.com లలో సంప్రదించగలరు.

ఇట్లు
తమ విశ్వసనీయుడు
అడ్డాల సుబ్బరాజు
(అడ్డాల సుబ్బరాజు)
అధ్యక్షుడు